REGD: NO. H 18 విడిప్రతి 0–20పై. 6–8–65 శుక్రవారం

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 37 ] సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి [ సంచిక 31

# ప్రభుత్వోద్యోగుల ప్రదర్శనం

## ఆర్థికమంత్రి అసంతృప్తికర సమాధానం

(మా హైదరాబాదు విలేఖరి)

ముప్పయివేలజనం. వీరిలో పలువురు విద్యాధికులు, బాధ్యతాయుతమైన కార్యభారం నిర్వహిస్తున్నవారు. మిగతావారు కార్మికులు; కాని విద్యుచ్ఛక్తి, మంచినీరు లాంటి కీలకమైన సేవలు నిర్వహించేవారు, కర్మాగారాల్లో, పరిశ్రమల్లో పనిచేస్తున్న వారు.

వీరంతా రాష్ట్రంనలుమూలలనుంచిరాజధానిలో గుమిగూడారు. సినిమాతారలను చూడడానికికాదు, కొత్త ప్రధానమంత్రిని సందర్శించడానికికాదు, నగరంలో అల్లాప్ చేయడానికంతకంటేకాదు.

జులై 29 న మధ్యాహ్నంనుంచే నగరం వివిధ దిక్కులనుంచి, కార్మికులు, సాయంత్రం ఆఫీసుటైమ్ కాగానే ప్రభుత్వ కార్యాలయాల్లోనుంచి ఉద్యోగులు ఊరేగింపుల్లో బయల్దేరి గాంధీభవనం వద్ద చేరారు. అక్కడినుంచి బ్రహ్మాండమైన ఊరేగింపులో పబ్లిక్‌గార్డెన్సులోని శాసనమండలి భవనంవైపు ఈ సమూహం తరలివెళ్ళింది.

ఇంతటి దీర్ఘమైన వూరేగింపు ఇదివరకెన్నడూ రాజధానిలో ప్రజలుచూసి వుండరు. పూర్తి క్రమశిక్షణతో అడుగుల్లో అడుగులు వేసుకుంటూ, నినాదాలతో మిన్నుముట్టిస్తూ కొనసాగింది. పోలీసు కమిషనరు ఇదివరకే శాసనసభా భవనాలచుట్టూ వర్లాంగుదూరంలోపల వూరేగింపులుకాదుకదా నలుగురికిమించి గుమికూడరాదని ఐపిసి సెక్షన్ 144 క్రింద వుత్తర్వులు జారీచేసి అమలు జరిపారు కనుక వూరేగింపు జాబితాలు (శాసనమండలి భవనం)కు సమీపంలో వున్న "నరూబాగ్" విశాలమైన లాన్‌లో గుమిగూడారు.

ధాదాపు మూడు లక్షల ప్రభుత్వోద్యోగులు సంతకాలుచేసిన పిటిషన్లను ఒక లారీలో తెచ్చారు. వాటిని వారివద్దనఅధ్యాపకుల నాయకుడైన వి. పి. రాఘవాచారి (శాసన మండలి సభ్యుడు) శాసన మండలి అధ్యక్షుడు గొట్టిపాటి బ్రహ్మయ్య



ఆర్థికమంత్రి డా. చెన్నారెడ్డి

ధనవసతి కల్పించుకొని ఉద్యోగులకు సానుభూతితో సాయపడండి!

గారికి సమర్పించారు. మరునాడు శాసనసభలో స్పీకరు సుబ్బారెడ్డిగారికి ప్రతిపక్ష నాయకుడైన పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారు సమర్పించారు. ఈ పిటిషన్లను, సభాపతి పన్ల సంఘానికి నివేదిస్తారు. వారు విచారణచేసి తమ అభిప్రాయాన్నో సిఫార్సునో సభలకు సమర్పిస్తారు. ఇందుకు ఐదారు మాసాలైనా పట్టవచ్చును.

ఇంతకూ ఈ వుద్యమం, ఆందోళన ఎందుకు? పగలంతా ఆఫీసుల్లో గడిపి, సాయంత్రం వుసూరుమంటూ యిళ్ళచేరే "మర్యాదస్తు"లైన వుద్యోగులు, మైళ్ల కొద్ది పెదులంటనడచి ఈ శ్రమ ఎందుకు వస్తున్నారు?

వారంతా అధికవేతనాలు కోరుతున్నారనేది అందరికీతెలును. అయితే శాసనసభలకు సమర్పించిన పిటిషన్లలోపేర్కొన్న వారి కోరికలుమాత్రం రెండో మూడో వున్నాయి. ఒకటి: కరువుభత్యాన్ని కేంద్ర ప్రభుత్వం తమవుద్యోగులకు యిస్తున్న మేరకు హెచ్చించాలి. ఇలా మద్రాసు, మైసూరుప్రభుత్వాలు యిటీవలనే చేశాయి. రెండు: హైదరాబాదులో పనిచేసేవారికి సిటీ అలవెన్సు ప్రత్యేకంగా యివ్వాలి. మూడు: పే కమిషనులో వుద్యోగులకు ప్రాతినిధ్యంయివ్వాలి.

ఇందులో మూడవది ప్రభుత్వానికి పెక్కు కారణాలవల్ల అంగీకారయోగ్యం కాకపోవచ్చును. మొదటిరెంటినీ సానుభూతితో పరిశీలించవచ్చును.

గవర్నరుగారి ప్రసంగంపై ఉభయ సభల్లో జరుగుతున్న చర్చల సందర్భంలో ప్రసంగిస్తున్నవారంతా వుద్యోగుల కోరికలన్నీ న్యాయమైనవేనని సానుభూతిచూపుతున్నవారే. అది సహజంకూడా. జీవితావసరమైన వస్తువుల ధరలన్నీ పెరగడం, వాటిని అదుపులోపెట్టడం ప్రభుత్వం చేయలేకపోవడంమూలాన్నే. కేంద్ర ప్రభుత్వం నియమించిన వేతనాలసంఘం అధ్యక్షులైన జస్టిస్ జగన్నాథదాస్, కరువు భత్యాన్ని హెచ్చించాలని సిఫార్సుచేశారు. దాన్ని పురస్కరించుకునే మద్రాసు,

—తొరవ 7-వ పేజీలో



ముఖ్‌మల్ దుస్తులలో ముదితలు ముచ్చటగా కనబడతారని పశ్చిమ జర్మనీ 'డిజైనరు' కాలేజి అమ్మాయిలకోసం ప్రత్యేకంగా తయారుచేసిన 'ఈవెనింగ్ డ్రెస్'

ప్రజాహృదయాధినేత

# నెహ్రూ స్మారక నిధికి నిర్బంధ వసూళ్లా!

నెహ్రూ స్మారకనిధిపేరుతో కీర్తిశేషులైన ఆ మహానాయకునికి తీరనిఅపచారం చేస్తున్నారు — ఆయన వారసులమనుకునే కాంగ్రెస్‌నాయకులు. నెహ్రూకు స్మారకనిధి వసూలుచేస్తుంటే దాన్ని ఆక్షేపించడం వుచితం అనిపించడంలేదు. కాని ఆ నిధిసేకరణకు అనుసరిస్తున్న పద్ధతులు చూస్తే పూరుకుండ మనస్కరించడంలేదు. ఈ భావసంఘర్షణలోనే మా యీ అభిప్రాయాన్ని ప్రకటిస్తున్నాము.



నెహ్రూ సామాన్య నాయకుడుకాడు. కారణజన్ముడు. కేవలం ప్రజానాయకు

—తొరవ 7 వ పేజీలో

రమణీయమైన – ఆకర్షణీయమైన
రంగులతో – తళతళలాడుతున్నవి

* * * * * *

బెనారస్ – కంచి – ధర్మవరం,
సిల్కు చీరెలు.

వెంకటగిరి నేతచీరలు మా ప్రత్యేకత

ఫ్యాన్సీ సిల్కుహౌస్

(కృష్ణా & కో ఎలక్ట్రికల్ ఎదురుగా)
ట్రంకురోడ్డు—నెల్లూరు

కాఫీలేకుండా కాలం గడవదు!

అంతటి ప్రాణప్రదమైన కాఫీ ఎంత బాగుండాలి?

మీకు రుచిగా - సంతృప్తికరంగా - చురుకుదనంగా - ఆరోగ్యకరంగా
వుండాలంటే కల్తీలేని స్వచ్ఛమైన కాఫీపొడి వాడాలి.

ఎవరిదైనా కొనండి – ఎక్కడైనా కొనండి
ప్యూర్‌కాఫీ మాత్రం కొనడం తప్పకండి!

ప్యూర్‌కాఫీ రుచిఏమిటో తెలుసుకోవాలంటే మా మిద్దెమీద మా కాఫీ ఒకకప్పు సేవించిచూడండి.
మీ కుటుంబానికి మంచి కాఫీ కావాలంటే మా డిలెక్సు లేక స్పెషల్ కాఫీ పొడిని వాడండి.
కాఫీత్రాగినతర్వాత మా వక్కపొడిని ఎటూ మీరు వేసుకోకుండా వుండలేరు!

నిర్మల కాఫీవర్క్సు – ట్రంకురోడ్డు – నెల్లూరు

( ఫోన్ :: 280 )

## లోకసంచారి

* స్టీవెన్సన్ మనవాడా? అందరివాడైవుండి ప్రత్యేకంగా మనవాడైన సందర్భాలు–
* ఉమ్మడిబజారు– డీగాల్ తృప్తిపడతాడా? హిరణ్యాక్షవరాలు కోరుతాడా?
* ఫ్రెంచిరాజకీయాలకంటే విచిత్రమైన బ్రిటిష్ రాజకీయాలు
* లేబర్, క.పార్టీలు కడకురాజీపడుతవా?

కీ. శే. అడ్లాయ్ స్టీవెన్సన్ మనవాడా? మనవాడే – మానవజాతికంతా 'మనవాడనే'భావం కలిగింది. తార్కాణం: "నేను చెబుతున్నాను, వినండి. నీ దేశాన్ని ప్రేమించదలిస్తే మానవజాతినంతటినీ ప్రేమించవలెను. ఈ ప్రేమయే కావి 'పాసంబికవ్యవస్థకు మూలం"–(చికాగో, 1963, మే 9) – ఆయన వక్కాలలో యిదొక ఆణిముత్యం.

అందరివాడైవుండి మనవాడు కావడం గాకుండా, ప్రత్యేకంగా ఆయన మనవాడైన సందర్భములు కొన్నిగలవు. ఒకటి గోవా– అందరికీ తెలిసినది. రెండు కాశ్మీర్– చాలమందికి తెలియనిమర్మం.

గోవాను కల్పుకోకుండా దశాబ్దంపైబడి నన్నందుకు అంతరంగికంగా మన ప్రభుత్వము అవహాన్యంపాలై, ఇక చావ్యం కూడదని చర్య సల్పిన మన సర్కార్‌వారి ఒపికను మెచ్చుకోలేదు సరిగదా, 'ఇంత హాడావిడిగా నెహ్రూప్రభుత్వం యిట్లా చేస్తుందనుకోలేదు'– అని స్టీవెన్సన్ విసుక్కున్నాడు. ప్రమాదో ధీమతామపి– అని ఎరిగినవాడుగనక నెహ్రూ దానినిపాటించలేదు, సరిపోయింది.

కాశ్మీర్‌లో షేక్‌అబ్దుల్లాసాహెబుకు మొదట తల తిరిగిపోవడానికి స్టీవెన్సన్ కారణమనే అభిప్రాయం ప్రబలింది. ఇది పైకి పొక్కలేదు. స్వతంత్రకాశ్మీర్ 'మహారాజా'కావై పోతానని మానసంలో అంకురించేసరికి, షేక్‌సాహెబు కంట్రోలుతప్పి ప్రవర్తించి, స్వేచ్ఛను పోగొట్టుకున్నాడు. అప్పటికీ – ఇప్పటికీ (ఈలోగా యెన్ని మార్పులుజరిగినా) ఆయనస్థితి అవిధంగానే పరిణమించింది.

అమెరికాఅధ్యక్షుని పనుపున యాత్ర కోసం స్టీవెన్సన్ యీ ప్రాంతాలకవ్వుడు వచ్చివుండెను. అమెరికా ప్రజాస్వామికంలో పవర్‌లోవున్నపార్టీ ఎదటిపార్టీలో యోగ్యుణ్ణి వెతికి యిటువంటిపనికి పంపిస్తుంది. ఆ సీమలో విదేశాంగనీతి రమారమి పుభయపక్షసమ్మతంగా వుంటుంది.



పిలానీ (రాజస్థాన్) లోని సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ రిసర్చి ఇన్‌స్టిట్యూటులో తయారవుతున్న టెలివిజన్ యంత్రాలను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా.

అనాడు ఆ యాత్రికుడు పెట్టించిన చిచ్చు చల్లారింది–ఎట్టకేలకు; దానిఫలం, బందిఖానా అగ్గిపెట్టినవానికి మిగిలినది.

స్టీవెన్సన్ జీవితంలో ఆఖరుఘట్టం మాత్రం చరిత్రాత్మకం. మన రాజకీయాల రూపం తద్వారా ద్యోతకమవుతుంది. ఐరానలో అమెరికా డొమినికా సీరిసి, దర్యనూ ఆయన సమర్థించాడు. కాని, మరణమాసన్నం కానున్న ఘడియలలో దేశాంతరమందు తన సమర్థన సత్యసమ్మతముకాదని ప్రకటించాడు. ఇట్టి మనస్తత్వం యెందరికుంటుంది?

* * *

అబ్రహాంలింకన్ తర్వాత ఇంతవాడు మళ్లీలేడని ప్రఖ్యాతిపొందిన స్టీవెన్సన్ వంటి ప్రాజ్ఞుడు అవిధంగాచేసినవ్వుడు, ప్రథమంనుండీ అసహాయశూరుడని పేరు మోసిన ఫ్రెంచినియంత డీగాల్ పశ్చిమ యూరప్ ఉమ్మడిబజారువారిని తిప్పలు పెట్టడంలో ఆశ్చర్యమేమున్నది?

మొండిగా డీగాలును డీకొంటే ఇన్నాళ్ల కృషీ భగ్నమైపోతుంది. అందువలన

—తొరవ 8 వ పేజీలో



కీ. శే. స్టీవెన్సన్

# మైసూరు–గోవాల బాదరాయణ బాంధవ్యం!

ముస్లి (హా. గతవారం ఉవ్యాఖ్య) ప్రతిపాదించిన శిస్త్రారాధన హర్షదాయకమైనా, అందులో ఆయన సూచించిన అటంబాంబు తయారీ వివాదగ్రస్తమని మేము పేర్కొనిన సందర్భం పాఠకులకు వరిచయము. మాకిపుడు పెద్ద అండ దొరికింది. నమ్మ – నమ్మకపో, ముస్లి పార్టీ సంస్థాపకుడే మాకుసహాయభూతుడైనాడు. ఈ పంక్తులు వ్రాసేముందుగా చదువరులందిన 'స్వరాజ్య' వారపత్రికలో, లక్నోలో కృష్ణమీనన్ అటంబాంబును గూర్చి పల్కినదానిని మెచ్చుకుంటూ, అది (బాంబు) మన ఆర్థికవరిస్థితిని నాశనం చేయడానికితప్ప మరేవిధమైన రక్షణకు లేక మిలిటరీ చర్యకు పనికిరాదని రాజాజీ స్పష్టీకరించెను.

మనం తప్పక శక్తివంతులంకావలెను. కాని, అటంబాంబు మన శక్తిని పెంచదు. మన వ్యయం అనవసరంగా అత్యధికమై, మన ప్రజానీక దరువు మరింత ఎక్కువచేస్తుంది.

కాంగ్రెస్‌మీద ఎంతకోపం వున్నా, కాంగ్రెస్ ప్రధాని అటంబాంబు వద్దన్నాడు గనక అది కావలసిందేనని రాజాజీ అనలేదు. కలసిందిని ముస్లి, రాజాజీ, మసానీలు హర్షించారు.

అట్లే, ప్రజాస్వామికం – సోషలిజం– ప్లానింగ్ అనే అంశత్రయంమీద రాజాజీ పక్కని విమర్శనాత్మక విధానాన్ని అవలంబిస్తే, ప్రజలు కృతజ్ఞులై వుంటారు. గాంధితత్వాన్ని జీర్ణంచేసుకుని, 'చోటాబాపూ' అనిపించుకున్నవ్యక్తి సోషలిజంలోని మూలసూత్రాన్నే ఖండించి–లాభాపేక్షలేనిది భాగ్యంరాదని, సోషలిజమును



గోవా ముఖ్యమంత్రి మహారాష్ట్రవాది శ్రీ బందోద్కర్.

బాంది నిర్భాగ్యదామోదరు లైబావద్దని దేశాన్ని హెచ్చరిస్తూవుంటే, ప్రజలకు దిక్కుతోచడంలేదు. నెహ్రూ అంతటివాడు మరెవరైనా రంగంలోకి దిగితేతప్ప, ఇట్టి కుతర్కానికి (మహానేర్పరియైన మహామహుని కుతర్కానికి) సమానస్కంధుడుగా జవాబు చెప్పగలవాడేడీ?

ఐతే, ఎదటివారి అసామర్థ్యం తనవాదం సత్యమని రుజువుచేయడానికి తోడ్పడదని ప్రాజ్ఞుడైన మాజీగవర్నర్ జనరల్‌కు మానసంలో అంకురిస్తే, మనం అదృష్టవంతులం. కాని విధి విలాసమందు మనకట్టివేళ సంప్రాప్తమయ్యేట్టు కన్పించదు.

కావున, కలిసివచ్చినంతవరకు పెద్దలకు నమస్కరించి, మిగిలిన విషయాలలో 'వదుగురాడుమాట పాడియై ధరజెల్లును' గనక అవిధంగా మనం మన ఆర్థికనీతిని దిద్దుకోకతప్పదు.

* * *

గోవాపై మైసూరీయుల తగదను దేశంలో యితరులెవరూ మెచ్చడంలేదు. మైసూరులో కొంకణం మాట్లాడేవారు పూర్వమహారాష్ట్రులు చాలమందివున్నారు. గోవాలో కొంకణం మాట్లాడే మహారాష్ట్రులు ఎంతోమందిగలరు. గోవా మహారాష్ట్రంలో కలిస్తే, వీరంతా కలుస్తారు. వీరుకలిస్తే, మైసూర్‌లోని కొంకణీయులూ వెళ్ళికలుస్తామంటే!–అదట మైసూరీయుల భీతి.

అనగా మైసూరు – గోవా బాంధవ్యం బాదరాయణ సంబంధం!

రెండవ ఎన్నిక లేకుండానే మహారాష్ట్రంలో గోవా కలియవలసినట్లు రూఢియైనదని కొంతరు వరిశీలకులంటున్నారు. ఈసారి ఎన్నికలోనూ కలయిక నెగ్గుతుందంటున్నారు. ఏది ఎట్లయినా, ఎన్నిక తప్పదని మన్నవద్దాని పల్కెను. దివరకు ఎన్నిక జరగకున్నా, గోవా ఖావిష్యత్తైపోయినా, గోవా రెండవఎన్నిక ప్రతిపాదన సందర్భంలో తనకొక విజయం కలిగిందని స్వతంత్రపార్టీ నర్మాత సంతోషిస్తున్నాడు.

ఎన్నిక జరిగేముందు మంత్రిమండలి రాజీనామా ఇయ్యవలసినదని తీర్మానంగావడం భారత ప్రజాస్వామికానికి శోభస్కరమని ఆయన అభిప్రాయం. 'గోవా పద్ధతి' దేశమంతటా ఎన్నికలలో అమలు జరిగితే, మనరాజ్యపద్ధతి అగత్యేగియమానంగా ప్రకాశిస్తుందని ఆయన విశ్వాసం.

కావచ్చును. కాని, ఎన్నికలలో నెగ్గిన

—తొరవ 8 వ పేజీలో


## హోటల్ నవయుగ

(న్యూ ఉడ్‌ల్యాండ్సుకు ఎదురుగా)

నె. 1 రు. బిషప్ అవెన్యూరోడ్ – మైలాపూరు

మద్రాసు-4.

బోర్డింగ్ – లాడ్జింగ్

రెండునదుపాయాలుగలిగి ప్రశాంతమైన వాతావరణంలో ఉన్నది - రుచిగల మాంసాహార భోజనం - కలతలేని సుఖమైన నిద్ర.

దయచేసి తప్పక రాండి.

మీ వాడు : కేతిరెడ్డి వెంకరెడ్డి.


## వారం... వారం...

దేశభ్రమరి

